తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, అక్టోబర్ 02, 2025 | సంపుటి-1 సంచిక-291 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily



# టికెట్టు ఇవ్వండి.. గెలిపించుకుంటాం!

## మునిపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల భరోసా

- రాహుల్ కిరణ్‌ను మునిపల్లి జడ్పీటీసీగా అభ్యర్థిగా ప్రకటించాలి
- ఆందోల్ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన నేత
- ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసే నేతపై ప్రజల భరోసా
- అధికార పార్టీకి చెక్ పెట్టాలంటే రాహుల్ కిరణ్ రావాలి



3

రాజకీయంలో ఎందరో తమ ప్రతిభను పరీక్షించుకోవడానికి వస్తుంటారు..కొందరు నిస్వార్థంగా ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వస్తే..మరికొందరు స్వలాభం కోసం రాజకీయాలను అడ్డుగా పెట్టుకుంటారు.. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వారిని వారి గుండెల్లో పెట్టుకొని వారినే తమ నాయకునిగా చెప్పుకుంటారు.. మరికొందరు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు, సమస్యలపై స్పందించే తీరును బట్టి అలాంటి నాయకుడు తమకు కావాలని కోరుకుంటారు...అదే కోవలోకి రాహుల్ కిరణ్ అనే యువనేత పేరు వినిపిస్తోంది..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాహుల్ కిరణ్‌ను గెలిపించుకుంటామని ప్రజల నుండే స్పందన రావడం గమనార్హం. వట్‌పల్లి మండలం పోతులబొగడ గ్రామానికి చెందిన రాహుల్ కిరణ్ కు మునిపల్లి జడ్పీటీసీగా టికెట్టు కేటాయిస్తే తప్పకుండా గెలిపించుకు తీరుతామని స్పష్టం చేస్తున్నారు.

(మునిపల్లి-సిరిన్యూస్)



పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లకు
విజయదశమి శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా గురువారం మా కార్యాలయానికి సెలవు శుక్రవారం సంచిక వెలువడదు.. పునర్దర్శనం శనివారం
శివశంకర్ రావు
మేనేజింగ్ డైరెక్టర్

# పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్, లొకేషన్ లను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలి
- మద్యం, డబ్బు విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలి
- ఎన్నికల వేల ప్రజలలో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపాలి
- పోలీసులు కీలక పాత్ర వహించాలి
- జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ పలు సూచనలు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2



# స్థానిక ఎన్నికలు సజావుగా జరగాలి

- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి

3





- పగ,ప్రతికరంతో కాంగ్రెస్ పాలన నడుస్తుంది
- దక్షిణ భారతదేశన్ని కేంద్రం చిన్నచూపు చూస్తుంది
- రేవంత్ పాలనపై మండిపడ్డ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

# భస్మాసుర హస్తంలా హస్తం పార్టీ

## ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను

5

ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగుల తోపాటు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు సరికాదని, ఈ రాష్ట్రానికి భస్మాసుర హస్తంలా హస్తం పార్టీ దాపురించిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, డి ఏ అంటే డోంట్ అస్క్ అనే తీరుగా రేవంత్ పాలన సాగుతుందని, కెసిఆర్ పాలనలో హోంగార్డులకు రూ పన్నెండు వేలు ఉన్న జీతాన్ని రూ . ఇరవై తొమ్మిది వేలు చేస్తే, రేవంత్ పాలనలో కేవలం రూ.డెబ్బై మాత్రమే పెంచారని, రేవంత్ పాలనలో ఒక్క పోలీస్ ఉద్యోగానికి కూడా ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

సిద్దిపేట ప్రతినిధి, (సిరి న్యూస్)

# పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి




- తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్, లొకేషన్ లను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలి
- చెడునడత గలిగిన గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని బైండ్ ఓవర్ చేయాలి
- మద్యం, డబ్బు విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలి
- ఎన్నికల వేల ప్రజలలో నమ్మకాన్ని, దైర్యాన్ని నింపాలి
- పోలీసులు కీలక పాత్ర వహించాలి
- జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ పలు సూచనలు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థలకు ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో జిల్లా పోలీసు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహణే లక్ష్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓలు, తమ ఏరియాలో గల అన్ని పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్స్, లను సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెటకుండా అన్నిరకాల ఏర్పాట్లను చేయించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తూ బౌండ్ ఓవర్ చేయాలని, ఎన్నికలను ప్రభావిత చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారి తమ కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాద్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, యువతకు క్రికెట్ కిట్ లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టే ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై యం.సి.సి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్స్పెక్టర్స్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.





# మహిషాసుర మర్ధినిగా వనదుర్గామాత

**మెదక్ రూరల్ అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా పదవ రోజైన బుదవారం నవమిని పురస్కరించుకొని అమ్మవారిని ఎరుపు రంగు వస్త్రాలతో మహిషాసుర మర్ధిని దేవిగా అలంకరించారు.ఆలయ అర్చకులు రాజేష్ శర్మ ,శంకర్ శర్మ,పార్థివశర్మతో పాటు ఇతర బ్రాహ్మణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజగోపురం తో పాటు గోకుల్ షెడ్ లోని అమ్మవారిని సైతం మహిషా సురమర్ధిని రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు మహిషాసుర మర్ధిని రూపంలో దర్శమిచ్చిన వన దుర్గామాత అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు దర్శించుకొని కుంకుమార్చనలో పాల్గొన్నారు.

ఏడుపాయల్లో చండీ హోమం

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోకుల్ షెడ్ లో భక్తులు చండీ హోమం నిర్వహించారు.ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన వనదుర్గా దేవి ని దర్శించుకొని చండీ హోమం లో పాల్గొని తరించిపోయారు.

### నేడు రాజరాజేశ్వరి దేవి గా వన దుర్గామాత దర్శనం

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదకొండవ రోజైన గురువారం దశమిని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా వనదుర్గా మాత (పసుపు రంగు పట్టు వస్త్రాలతో) దర్శనమివ్వనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# విజయదశమి అజేయ సత్యానికి సంకేతం

**మెదక్ రూరల్, అక్టోబర్ 1 (సిరి న్యూస్):** ప్రతి పండుగ మనసుకు ఆనందం, జీవితానికి మార్గదర్శనం ఇస్తుంది. వాటిల్లో దసరా పండుగ ఒక ప్రత్యేకమైనది. ఇది కేవలం ఆచార వ్యవహారం మాత్రమే కాదు, ధర్మం అధర్మం, సత్యం అసత్యం, శుభం అశుభం, మధ్య జరుగుతున్న నిత్య సంగ్రామంలో, ఎప్పటికీ విజయం సత్యానికే అన్న సందేశాన్ని మనకు గుర్తు చేస్తుంది.

### రావణాసురుని వధ రాముని విజయం:

త్రేతాయుగంలో భగవాన్ శ్రీరాముడు, రాక్షసాధిపతి రావణునిపై విజయాన్ని సాధించిన రోజే విజయదశమి. ఈ సంఘటన ద్వారా మనకు స్పష్టమవుతుంది అహంకారం, దురాశ, అధర్మం ఎంత బలంగా ఉన్నా, చివరికి నశించిపోతాయి. ధర్మం, కరుణ, నిజాయితీ ఎంత చిన్నబలంగానైనా, అది నిలిచిపోతుంది.

### మహిషాసురుని సంహారం దుర్గాదేవి శక్తి:

ఇంకో వైపు, దేవతల శక్తుల సమాహారంగా జన్మించిన దుర్గాదేవి, మహిషాసురునిపై విజయాన్ని సాధించిన రోజుకూడా ఇది. స్త్రీ శక్తి, ఆధ్యాత్మిక శక్తి, భక్తిశక్తి ఏ రూపంలోనైనా దైవం మనకు సహకరిస్తుందని ఈ గాథ చెబుతుంది.





### అయ్యుధ పూజ శ్రమకు గౌరవం:

దసరా రోజున 'అయ్యుధపూజ' నిర్వహించడం ఒక విశిష్ట సంప్రదాయం. ఇది కేవలం ఆయుధాల పూజ మాత్రమే కాదు, మన శ్రమ, మన ఉపాధి, మన వృత్తి పట్ల కృతజ్ఞతను వ్యక్తపరచే సందర్భం. రైతు దున్నె, విద్యార్థి పుస్తకాలు, కార్మికుడి పనిముట్లు అన్నీ దేవతత్వం కలిగినవే అని ఇది సూచిస్తుంది.

### జీవితానికి బోధ:

విజయదశమి మనకిచ్చే గొప్ప సందేశం సత్యం ఎప్పుడూ ఓడిపోదు, అబద్ధం ఎప్పుడూ నిలబడదు, ప్రతి మనిషి జీవితంలో సమస్యలు రావచ్చు, చెడు శక్తులు ఎదురవచ్చు.కానీ ధైర్యం, విశ్వాసం, కృషి, ధర్మబద్ధతతో ముందుకు సాగితే విజయమే చివరి ఫలితం.




# టికెట్టు ఇవ్వండి.. గెలిపించుకుంటాం!

## మునిపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల భరోసా

- రాహుల్ కిరణ్‌ను మునిపల్లి జడ్పీటీసీగా అభ్యర్థిగా ప్రకటించాలి
- ఆందోల్ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన నేత
- ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసే నేతపై ప్రజల భరోసా
- అధికార పార్టీకి చెక్ పెట్టాలంటే రాహుల్ కిరణ్ రావాలి



**(మునిపల్లి-సిరిన్యూస్)**

రాజకీయంలో ఎందరో తమ ప్రతిభను పరీక్షించుకోవడానికి వస్తుంటారు..కొందరు నిస్వార్థంగా ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వస్తే..మరికొందరు స్వలాభం కోసం రాజకీయాలను అడ్డుగా పెట్టుకుంటారు..ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వారిని వారి గుండెల్లో పెట్టుకొని వారినే తమ నాయకునిగా చెప్పుకుంటారు.. మరికొందరు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు, సమస్యలపై స్పందించే తీరును బట్టి అలాంటి నాయకుడు తమకు కావాలని కోరుకుంటారు...అదే కోవలోకి రాహుల్ కిరణ్ అనే యువనేత పేరు వినిపిస్తోంది..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాహుల్ కిరణ్‌ను గెలిపించుకుంటామని ప్రజల నుండే స్పందన రావడం గమనార్హం. వట్‌పల్లి మండలం పోతులబొగడ గ్రామానికి చెందిన రాహుల్ కిరణ్ కు మునిపల్లి జడ్పీటీసీగా టికెట్టు కేటాయిస్తే తప్పకుండా గెలిపించుకు తీరుతామని స్పష్టం చేస్తున్నారు.

నిత్యం ప్రజల్లో ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న రాహుల్ కిరణ్ లాంటి నాయకుడు తమకు అవసరమని మునిపల్లి మండల ప్రజలు కోరుతున్నారు. జడ్పీటీసీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తే గెలిపించుకునే బాధ్యత మాదని చెబుతున్నారు. అటు అధికార పక్షం కాంగ్రెస్ నుంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిష కూడా మునిపల్లి జడ్పీటీసీ గా పోటీ చేయాలనుకుంటున్నట్లు సమాచారం. అయితే బిఆర్ఎస్ పార్టీ తరపున రాహుల్ కిరణ్ బరిలో దిగితే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత విధానాలను ఎండగడుతూ గట్టి పోటీనిచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత 2014, 2018లో అప్పటి ఎమ్మెల్యే ఎన్నికలలో బలంగా పనిచేసి క్రాంతి కిరణ్‌ను గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు అన్ని విషయాలలో చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీ క్యాడర్ ను కాపాడుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. అదేవిధంగా డిక్కీ లాంటి స్వచంద సంస్థ ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు వ్యాపారంలో ఆర్థిక మేళకువలు నేర్పుతూ వ్యాపార అవగాహన సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి ఎంతోమందికి దగ్గరయ్యారు. ఆందోల్ నియోజకవర్గంలో గతంలో తన సోదరుడు క్రాంతి కిరణ్ చేసిన అభివృద్ధి, తనకున్నఇమేజ్ రాహుల్ కిరణ్ ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ జడ్పీటీసీగా టికెట్ కేటాయి స్తే తాము గెలిపించుకుంటామని కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారు. మునిపల్లిలో రాహుల్ కిరణ్ అభ్యర్థి అయితే జిల్లాలో మిగతా స్థానాల్లో కూడా ప్రభావం ఉంటుందని, ఇంకా కొన్ని ఎక్కువ సీట్లను గెలువవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

### టికెట్టు ఇవ్వండి.. గెలిపించడం మావంతు...

మునిపల్లి జడ్పీటీసీ అభ్యర్తిగా బీఆర్ఎస్ పార్టీ టికెట్టు కేటాయిస్తే గెలిపించుకోవడం మా వంతు అంటూ మండల ప్రజలతో పాటు, బీఆర్ఎస్ కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. సామాజిక సేవతో పాటు నియోజకవర్గంలో మంచి గుర్తింపు పొందిన రాహుల్ కిరణ్ మునిపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థిగా సరియైన నేత అని చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధితో పాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు లాభిస్తాయని భావిస్తున్నారు. పార్టీ అధిష్టానం టికెట్టు కేటాయిస్తే గెలిపించుకునే బాధ్యత మాదేనని కార్యకర్తలు చెప్పడం విశేషం. ఈ విషయమై రాహుల్ కిరణ్‌ను ప్రశ్నించగా పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వకున్నా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే, మండల ప్రజలు కోరుకుంటే పోటీ చేస్తానని చెప్పడం విశేషం.

# స్థానిక ఎన్నికలు సజావుగా జరగాలి

- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి,అక్టోబర్ 1 (సిరి న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హైమావతి కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఎన్నికలలో ఉపయోగించే అన్ని రకాల సామాగ్రి, భోజనం, వాహనాలు, షామియానా ఇతర అన్ని రకాల వాటికి సంబంధించి ధరలను ఫిక్స్ చేయడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ముందస్తు అనుమతి తీసుకొని నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతలలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 08457-230000 హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.




# అందుబాటులో అన్ని రకాల మందులు

- పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య
- ప్రాథమిక వెటర్నరీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**నార్సింగి, అక్టోబర్ 1 (సిరిన్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక వెటర్నరీ సెంటర్ ను జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని మందుల, వాక్సినేషన్ రికార్డులను, మందుల నిల్వలు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ ఎస్ వెంకటయ్య మాట్లాడుతూ ఆసుపత్రి పని తీరు కోసం ఆకస్మిక పర్యటన చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులను, ఇటీవల సరఫరా జరిగిన మందుల నిల్వలు, పరిసరాలను పర్యవేక్షించడం జరిగిందని, మండల పశు వైద్య అధికారి డాక్టర్ సుధాకర్, సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వర్షా కాలంలో జీవాలు, పశువుల లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ అని, వాటికి సంబంధించిన అన్ని రకాల మందులు కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇటీవలే జిల్లాకు 42 లక్షల మందులు వచ్చాయని, అలాగే గొర్రెలు, జీవాల కోసం డివోర్మింగ్ మందులు కూడా వచ్చాయని, త్వరలోనే అన్ని మండలాలలో డివోర్మింగ్ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. సాధారణంగా వర్షా కాలంలో జీవాలలో వచ్చే పీపీఆర్, షిపాక్స్, ఎల్ఎస్డీటీ కు సంబంధించిన టీకాలు కూడా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల వెటర్నరీ కేంద్రంలో గోపాల మిత్ర ఫజల్, అటెండర్ స్వామి ఉన్నారు.



# సిరి ఆధ్యాత్మికం

# శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం



## ఓం శ్రీ మాత్రే నమః

### శ్రీ రాజరాజేశ్వరి స్తోత్రం

అంబా మోహిని దేవతా త్రిభువనీ
ఆనంద సంధాయినీ;
వాణీ పల్లవ పాణి వేణు మురళీ
గాన ప్రియాలోలినీ।
కళ్యాణీ ఉడురాజబింబ వదనా
ధూమ్రాక్ష సంచారిణీ;
చిద్రూపీ పరదేవతా భగవతీ
శ్రీ రాజరాజేశ్వరీ॥



## శమీవృక్ష(జమ్మిచెట్టు)విశిష్టత

"శమీ శమయతే పాపం
శమీ శత్రువినాశనీ
అర్జునస్య ధనుర్ధారీ
రామస్య ప్రియదర్శిని
కరిష్యమాణ యాత్రయాం
యధా కాలం సుఖమయా
తత్ర నిర్విఘ్న కరీత్వం
భవ శ్రీరామ పూజితే"

శమీ వృక్షం పాపాలను పోగొడుతుంది. శత్రువులను నశింపజేస్తుంది. ఈ వృక్షం అర్జునుడిని ధనుస్సును ధరింపజేసింది. శ్రీరాముడికి ప్రియమైన సీతమ్మ దర్శనం కలిగించింది. తాను చేయబోయే విజయ యాత్రలో శ్రీరాముడిచే పూజలు అందుకున్న ఓ శమీ వృక్షమా! నాకు విఘ్నాలు కలుగకుండా చేయుము. అని ఈ శ్లోకం వివరిస్తుంది.



# విజయాల దశిమి విజయ దశమి

ప్రతి సంవత్సరం ఆశీర్వదిజమాసంలో శుక్లపక్షంలో దశమి తిథి రోజు జరిపేది విజయదశమి ఉత్సవం ఇది శుద్ధ పార్టీ నుంచి దశమి వరకు పది రోజులపాటు జరుగుతుంది దీన్ని దేవీ నవరాత్రులు అంటారు శరదృతువులో వస్తుంది కనుక శరన్నవరాత్రులు అంటారు 10 రోజుల పాటు జరుగుతుంది కాబట్టి దసరా అని కూడా వ్యవహరిస్తారు పదవరోజును దశమి నాడు విజయదశమి హైందవులకు ప్రధానమైన పండుగ.

### అశ్వీన్యస్య సితే పక్షి
### దశమ్యం తారకోదయే।
### సకాలో విజయే నామ;
### సర్వ కామార్థ సాధకః॥

ఈ శ్లోకం ఆశ్వయుజ శుద్ధ దశమినాటి సంధ్యా సమయాన్ని విజయకాలంగా తెలుపుతుంది. ఇది సర్వాకామ్యార్థ సాధకం. దశమి రోజున జనులందరూ సీమోల్లంఘనం చేస్తారు. సీమోల్లంఘనం అంటే ఆ రోజు సాయంకాలం గ్రామ ప్రజలందరూ తమ గ్రామ పొలిమేర్లు దాటి వెళ్తారు. అక్కడ శమీ పూజ నిర్వహిస్తారు. శమీ వృక్షం (జమ్మి చెట్టు)ను మంగళ వాయిద్యాలతో, సుగంధ ద్రవ్యాలతో, అర్ఘపాద్యాయులతో పూజిస్తారు. పూజా సమయంలో శమీ వృక్ష విశిష్టతను తెలియజేసే శ్లోకాలు పఠిస్తారు.

## అర్జునస్య ధనుర్ధారీ

అజ్ఞాతవాస కాలంలో విరాటరాజు రాజ్యంలో తలదాచుకున్న పాండవులు తమ మహిమాన్వితమైన ఆయుధాలను శమీ వృక్షం పై ఉంచారని ఐతిహ్యం. ఉత్తర గోగ్రహణ కాలంలో అర్జునుడు తన గాండీవాన్ని శమీ వృక్షంపై నుంచి తీసుకొని మరల దాన్ని సంధించి యుద్ధంలో విజయం సాధించాడు. విజయుడు విజయం సాధించిన ఆనాటి దశమి తిథియే ఈనాడు మనం జరుపుకుంటున్న విజయదశమి. ఈ భారత గాధ "అర్జునస్య ధనుర్ధారి" అనే విషయాన్ని వ్యక్తపరుస్తుంది.

## రామస్య ప్రియదర్శినీ

శ్రీరామచంద్రుడు రావణునితో యుద్ధం చేస్తున్నప్పుడు రావణుడి శిరస్సులు తెగిపోతూ రక్త బిందువులు భూమి మీద పడుతున్న కొద్దీ శిరస్సులు తిరిగి యధా పూర్వకంగా అతుక్కుంటున్నాయి. ఈ స్థితిలో శ్రీరాముడు కలత చెందాడు. వెంటనే జగన్మాత దుర్గమ్మను పూజించి ఆమెను ప్రసన్నురాలిగా చేసుకున్నాడు. అంతవరకు నిద్రిస్తున్న ఆ దేవి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు మేల్కొంది. కనుక ఆనాటి నుంచి శ్రీరాముడు అసాధారణ పరాక్రమంతో యుద్ధం చేసి పదవ రోజున అనగా విజయదశమి రోజున పూర్తిగా విజయాన్ని పొందాడు. శ్రీరామచంద్రుడు శమీ వృక్షాన్ని పూజించి తన అర్ధాంగి సీతాదేవితో సహా అయోధ్యను చేరుకున్నాడు. ఈ కారణం వల్ల ఈ తొమ్మిది రోజులు అయోధ్యా వాసులు పండుగ జరుపుకొని దశమి రోజున శమీ పూజ నిర్వహించారు. ఈ రామాయణ గాధ "రామస్య ప్రియదర్శినీ" అనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. అందుకే విజయదశమి రోజున శమీ పత్రాలను పరస్పరం ఇచ్చి పుచ్చుకొని ఆలింగనాలతో ఆశీస్సులతో అభినందనలు తెలుపుకునే ఆచారం (ఈ పండగ రోజు) అనాదిగా వస్తున్నది. దీనివల్ల పరస్పరం ప్రేమాభిమానాలు పెరిగి సుఖశాంతులు కలుగుతాయని హైందవులు నమ్ముతారు.

సనాతన ధర్మం లో ప్రతి సంవత్సరము ఆశ్వయుజ మాసాన శుక్లపక్షంలో దశమి తిథి రోజున జరిపేదే విజయదశమి ఉత్సవం. ఇది శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు పది రోజులపాటు జరుగుతుంది. దీన్నే 'దసరా' అని కూడా వ్యవహరిస్తారు. పదవ రోజున దశమిని విజయదశమి అంటారు. హైందవులకిది ప్రధానమైన పండుగ. "అశ్వీన్యస్య సితే పక్షే దశమ్యాం సర్వకామార్ధ సాధకః" అని ఈ శ్లోకం. ఆశ్వయుజ శుద్ధ దశమి నాటి సంధ్యా సమయాన్ని విజయకాలంగా గుర్తించారు పండితులు. సర్వకామార్ధ సాధకం విజయదశమి రోజున జనులందరూ సీమోలంఘనం చేస్తారు. అంటే ఆ రోజు సాయంకాలం గ్రామ ప్రజలందరూ తమ గ్రామ పొలిమేరలు దాటి వెళతారు. అక్కడ శమీ పూజ నిర్వహిస్తారు. పూజా సమయంలో "శమీ శమయతే పాపం....రామస్య ప్రియ దర్శిని" అనే శ్లోకాన్ని పఠిస్తారు. శమీ పాపాలను పోగొడుతుందని నమ్ముతారు. దేవి నవరాత్రులు రాక్షసులతో పోరాడి ఒక్కొక్క రోజు ఒక్కొక్క రాక్షసుడిని అంతమందిస్తుంది. అందుకే ఈ తొమ్మిది రోజులు అమ్మవారి దేవాలయాల్లో ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవతగా అమ్మవారిని అలంకరించి పురోహితులు దీక్షతో పూజలు చేస్తారు. ఈ రోజున ఆయుధ పూజలు కూడా నిర్వహించే ఆచారం ఉన్నది. రామాయణ, భారతాల ప్రకారంగా పాండవులకు శ్రీరామచంద్రుడికి శమీ వృక్షము విజయాన్ని ప్రసాదించిందని తెలుస్తుంది. ఇలా విజయదశమి విజయాలను ఇచ్చే విజయదశమిగా హైందవులు నమ్ముతారు. అయితే ఇదే రోజు 1925 విజయదశమి రోజున నాగపూర్ లో డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవర్ గారు (డాక్టర్జీ) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(RSS)ను స్థాపించారు. సరిగ్గా ఈ రోజుకి 100 సంవత్సరములు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(RSS). ఇలా సనాతన హైందవ ధర్మానికి ప్రతీకగా విజయదశమి విజయాల పరంపరను గుర్తుచేసే మహోన్నతమైన ఉత్సవంగా హిందవులు జరుపుకుంటున్నారు

## ఆనందంగా ఆయుధ పూజ

దశమి రోజున ఆయుధ పూజను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు ఆయుధాలు మాత్రమే కాకుండా కులవృత్తులకు సంబంధించిన పరికరాలను ఆయా వృత్తుల వారు విజయదశమి రోజున పూజించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఈరోజు వాహనాలను పసుపు కుంకుమలతో పూలమానులతో మామిడి తోరణాలతో అలంకరించి వేడుకను జరుపుకుంటారు.



"సాహిత్య కళా విభూషణ్"
**చౌదూరి నరసింహారావు**
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు



## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, దుర్గా వాహిని స్థాపన

1925 నాగపూర్ లో ఇదే రోజున పరంపూజ్య డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్ (డాక్టర్జీ) కేవలం ఐదుగురితో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని స్థాపించాడు. ఈరోజుకి సరిగ్గా ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలను విశ్వమంతా జరుపుతుంది. 1991లో విశ్వహిందూ పరిషత్ దుర్గా వాహిని ని స్థాపించింది. మహిళలను అపరదుర్గలుగా తీర్చిదిద్దే సంస్థ ఇది. ఇలా విజయ దశమి పురాణ ఇతిహాస కాలము నుంచే కాకుండా ఆధునిక కాలంలో కూడా ఎన్నో విజయాలకు మూలమై ఎంతో స్ఫూర్తిని ఇస్తున్నటువంటి ఉత్సవం. అందుకే ఈ విజయ దశమిని అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకొని సనాతన హైందవ సంప్రదాయాన్ని సంపన్నం చేయాలి! భారతదేశాన్ని మరల గురు స్థానంలో నిలబెట్టాలి!



# భస్మాసుర హస్తంలా హస్తం పార్టీ

- ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను
- పగ,ప్రతికరంతో కాంగ్రెస్ పాలన నడుస్తుంది
- దక్షిణ భారతదేశన్ని కేంద్రం చిన్నచూపు చూస్తుంది
- రేవంత్ పాలనపై మండిపడ్డ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి,అక్టోబర్ 1 (సిరి న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులతోపాటు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు సరికాదని, ఈ రాష్ట్రానికి భస్మాసుర హస్తంలా హస్తం పార్టీ దాపురించిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, డి ఏ అంటే డోంట్ అస్క్ అనే తీరుగా రేవంత్ పాలన సాగుతుందని, కెసిఆర్ పాలనలో హోంగార్డులకు రూ పన్నెండు వేలు ఉన్న జీతాన్ని రూ . ఇరవై తొమ్మిది వేలు చేస్తే, రేవంత్ పాలనలో కేవలం రూ.డెబ్బై మాత్రమే పెంచారని, రేవంత్ పాలనలో ఒక్క పోలీస్ ఉద్యోగానికి కూడా ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక ఓల్డ్ పెన్షన్ స్కీం పథకానికి మంగళం పాడారని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తానని వారికి మొండి చేయి చూపారని, రేషన్ డీలర్లు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని,ధూప దీప నైవేద్య పథకాన్ని కూడా బంద్ చేశారని, ఆటో డ్రైవర్లు ఆశా వర్కర్లు, అంగన్వాడీలు నిరాశలో ఉన్నారని, రైతులు యూరియా కోసం అగచాట్లు పడుతున్నారని,ఇక రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి వస్తే మరి దారుణంగా ఉందని,వీటన్నిటినీ ప్రశ్నిస్తే ఉద్యోగ సంఘాల నేతలపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఏ ఒక్కరికి ఆశాజనకంగా లేని ఈ ప్రభుత్వం దండగ అన్నారు. అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం పగ,ప్రతీకారంతో పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు మూడు శాతం డిఏ పెంచి ఉద్యోగులకు తీపి కబురు చెప్తే,రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిరాశే మిగిల్చిందన్నారు. దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని గోధుమకు నూట అరవై రూ. పెంచి క్వింటాలకు మద్దతు ధర రెండు వేల ఐదు వందల ఎనభై ఐదు ప్రకటించి, వరికి మాత్రం రూ. అరవై తొమ్మిది పెంచి క్వింటాలకు రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది గా ప్రకటించడం దారుణం అన్నారు దేశంలోనే అత్యధికంగా వరి పండించేది మన తెలంగాణ రాష్ట్రమేనని, గోధుమ కు ఒక ధర వరికి ఒక ధర ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, రైతు పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.

---


# అందరివాడుగా అంబేద్కర్

- గౌతమ బుద్ధుని బోధనల ప్రకారమే భారత రాజ్యాంగం ★ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్)** ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అందరి నోటా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. మహారాష్ట్ర నాగపూర్ లో జరిగే దీక్ష భూమి సభ యాత్రకు వెళుతున్న వారికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ, అంబేద్కర్ వంటి వారే ప్రేరణ పొందిన వ్యక్తి గౌతమ బుద్ధుడని,గౌతమ బుద్ధుడి బోధనలను అనుసరించి అంబేద్కర్ ఈ దేశ దశ దిశ మార్చేలా రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రశాంతమైన జీవనంతో పాటు దుఃఖాల నుండి విముక్తి పొందడమే లక్ష్యంగా బుద్ధుని బోధనలు ఉంటాయని,నేటి యాంత్రిక జీవనానికి బుద్ధుని ధర్మ సూత్రాలు అవసరమన్నారు. మన బిఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ వద్ద బుద్ధవనం ఏర్పాటు చేసి గౌతమ బుద్ధుడికి ఘనమైన గౌరవం కల్పించిందని,ఎక్కడా లేని విధంగా బుద్ధవనంకు చైర్మన్ ను నియమించడమే కాకుండా ఒక పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని,సచివాలయం పక్కనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని కూడా నిర్మించుకున్నామని గుర్తు చేశారు. సిద్దిపేటలో కూడా బుద్ధవనం ఏర్పాటు చేయాలని ఆలోచన నాకు ఉందని ,ఒక్కొక్కటిగా అన్ని చేసుకున్నామని,ఈలోపు ప్రభుత్వ మారిందని,రేపు మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో చేపట్టిన అన్ని పనులు ఎలాగైతే ఆదర్శంగా ఉన్నాయో మన బుద్ధవనం కూడా అదే విధంగా ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుకుందామన్నారు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో ఆరోజుల్లోనే అంబేద్కర్ ఐదు లక్షల మందితో సభను నిర్వహించి దీక్ష భూమిని స్థాపించారని,ప్రతి విజయదశమి సందర్భంగా అక్కడ బుద్ధుని ఉత్సవాలు జరుపుకోవడం గర్వంగా ఉందని,అక్కడికి మీరు వేసే ప్రతి అడుగు అంబేద్కర్ గౌతమ బుద్ధుడి ఆశయాల సాధన దిశగా కొనసాగడం మన సిద్దిపేటకు గర్వకారణమన్నారు.



# ముందీ పంచాయితీని నివారించండి



- చిన్న గ్రామపంచాయతీలో కూడా లక్షలు వెచ్చించాల్సిందే
- మేజర్ గ్రామపంచాయతీలకు కోట్లల్లో ఖర్చు
- ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయాందోళనలకు గురవుతున్న నాయకులు
- లక్షలు ఖర్చుపెట్టిన సందిగ్ధంలో నాయకులు

**మెదక్ రూరల్, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఈ సారి ఎన్నికల్లపై మరింత దృష్టి పడేలా బీసీ రిజర్వేషన్‌ల అంశం చేసింది. గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు ప్రజా ప్రాతినిధ్యం ఉండాలనేది భారత రాజ్యాంగ నిర్దేశనం. దీంతో విస్మరణకు గురైన సామాజిక వర్గాల వారూ గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నికవుతున్నారు. కొంత మంది వార్డు సభ్యులుగా, ఎంపీపీలుగా, జిల్లా పరిషత్ సభ్యులుగా, ఛైర్మన్‌లుగా ఎన్నుకోబడుతున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ఎన్నికల కోలాహలంలో కొట్టుకుపోతున్న మరి కొన్ని విషయలూ ఉన్నాయి. వీటి గురించి చాలా లోతుగా పరిశీలిన చేయాల్సిన అవసరం, అనివార్యత ఎంతైనా ఉంది. ప్రస్తుత రోజుల్లో భారత దేశంలో ప్రతీ ఎన్నిక చాలా ఖరీదైన వ్యవహారంగా మారిపో తోంది. దేశవిదేశాల్లో వివిధ రకాల వ్యాపారాలు చేసుకునే వారు ఎన్నికల్లో పోటీపడటం ప్రారంభమైన తర్వాత పరిస్థితిలో చాలా మార్పులు వచ్చాయి. గ్రామ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కొన్ని గ్రామాల్లో లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఎందుకీ ఖర్చు? ఏం సాధించాలని ఇట్లా పందేరాలు ఆడుతున్నారు? కొన్ని గ్రామాల్లో ఏకగ్రీవాలు కూడా అవుతున్నాయి. మరి కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవిని వేలం వేస్తున్నారు. ఇదంతా ప్రజాస్వామ్య స్ఫూర్తేనా? ఇలాంటి చర్యలు రాజ్యాంగ బద్ధమేనా? తర్కించుకోవాల్సిన తరుణం ఇదే.

**శిబిరాలుగా కాసులతో బహిరంగ జూదం**

అంతా బహిరంగంగానే జరుగుతూ ఉంటుంది. ఎవరూ ఏమీ అనరు. కొన్ని ప్రాంతాల్లో డబ్బులు తమకు ఇవ్వలేదని ప్రజలు ధర్నాలు చేసిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటివి మీడియాలో ఆఫ్‌బీట్ వార్తలుగా ఓ రెండు బులిటెన్‌లకు పరిమితమవుతున్నాయి. చాలా సున్నీతమైన విషయంపై వేదన చెందాల్సిన సమాజం దాని గురించి పట్టింపు లేనట్లుగా, చూసీచూడనట్లుగా, చూసినా తమకు సంబంధమే లేదన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఎన్నికల కమిషన్ ఇలాంటి వాటి గురించి క్షేత్రస్థాయి చర్యలు తీసుకోవాలి.

అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కార్యోన్ముఖంగా కదలాలి. ఇవేవీ జరుగడం లేదని చాలా మంది అభిప్రాయం. ఇంతకు పూర్వం, గ్రామాల్లో కొన్ని సామాజిక వర్గాల వారిదే పెత్తనం. వారు చెప్పినట్టుగా ప్రజలు ఓట్లు వేసే వారు. లేదంటే ఏకగ్రీవమని తేల్చేసేవారు. భూస్వామి, పట్వారి లేదా ప్రాభల్యమున్న వారి చేతిలో ఈ తతంగమంతా నడిచేది. ఇప్పుడు మరో రూపంలో పెద్ద కులం వారి పెత్తనాలే నడుస్తున్నాయి. అందులో కాసుల రూపంలో మరింత బలపడ్డాయనే అభిప్రాయం చాలా మందిలో ఉంది.రాబోయో రోజుల్లో ఎమ్మెల్యే కావాలని భావించే కోటీశ్వరులు ముందుగానే గ్రామాలపై పట్టు సాధించేందుకు ఇలాంటి ఎన్నికలను తొలి మెట్టుగా చేసుకుంటున్నారు. నియోజకవర్గ ఓటర్లకు దగ్గరవుతున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ లేదా జిల్లా పరిషత్ సభ్యులకయ్యే ఎన్నికల ఖర్చును వారే భరిస్తున్నారు. ఇట్లా రెండు, మూడు శిబిరాలుగా పోటీ ఉంటుంది. అన్ని శిబిరాలను కాసులతో ఆదుకొని, కష్టకాలం నుంచి గట్టెక్కించేందుకు సదరు పెద్ద సామాజిక వర్గ పెద్దలే అండగా ఉంటూ- ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయిస్తుంటారనేది చాలా మంది అభిప్రాయం. గ్రామ స్థాయిలో కులాల వారిగా ఓటర్లను ప్రభావితం చేయడంలో కుల సంఘాలు చాలా బీజీగా ఉంటాయి. అంతేకాదు కుల సంఘాల నాయకుల పాత్రా గణనీయంగానే ఉంటుంది.ఫలనా గ్రామంలో ఫలనా వ్యక్తి మద్దతు వల్ల ఫలానా వ్యక్తి సర్పంచ్ అయ్యాడు అనే మాటలను చాలా తరచుగా వింటూ ఉంటాం. అంటే ఇప్పటికీ గ్రామాల్లో కొన్ని సామాజిక వర్గాల వారిదే పెత్తనం నడుస్తోందనే విషయం చాలా సులభంగా అర్థమవుతుంది. కొందరు ఎవరి మద్దతు లేకుండా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తున్న వారూ ఉన్నారు. వారు అప్పులు చేసి మరీ ఎన్నికల్లో ఖర్చు పెడుతున్నారు. ఉన్న ఆస్తులను అమ్ముకుంటున్నారు.పేరు, పలుకుబడిలాంటి విషయాలు బహుషా బాగా ప్రభావితం చేయడం వల్లనే ఇట్లా జరుగుతుందేమో పరిశోధన చేయాలి. కొంతమంది కొంత మెరుగైన జీవితం అనుభవిస్తూ ఉండి, ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల పేదరికంలోకి పోయిన వారూ ఉన్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవితం వెళ్లదీస్తున్న వారూ ఉన్నారు. అప్పులపాలైన జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీల గురించిన వార్తలు మీడియాలో వస్తూ ఉంటాయి. వీరంతాకూడా బహుజన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో తాము చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన వారూ ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన ఆనందం వారికి కొద్ది నెలలు కూడా ఉండటం లేదు. ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు ఇస్తున్న నిధుల గురించి ఎంత వక్కువ మాట్లాడితే అంత మంచిది. ఎన్నో ఆశలతో గెలిచిన వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. చేసిన అప్పులు తీర్చేందుకు కొత్త అప్పులు చేస్తున్న వారూ ఉన్నారు. పెద్దల అండదండలున్నవారు, ఆర్థికంగా స్థితిమంతులైన వారు అప్పులైనా భరించి ముందుకు సాగే అవకాశం ఉంటుంది. కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి చెప్పాల్సిన పని లేదు. కొందరు మితిమీరిన ఖర్చులను అలవాటు చేయడం వలన అర్హులైన వారు, నిజాయితీగా ప్రజలకు సేవ చేద్దామని భావించే వారికి ఈ ఎన్నికలు పెనుభారంగా మారుతున్నాయి. కేవలం సర్పంచ్ ఎన్నికలు మాత్రమేకాదు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కనీసం డబుల్ డిజిట్ కోట్లు ఖర్చు పెట్టందే గెలవడం కష్టమనే మాటలు చాలా తరచుగా వింటూ ఉంటాం. గ్రామాలకు ప్రభుత్వాలు విడుదల చేసే నిధుల శాతం చాలా తక్కువ. కొన్ని చిన్న గ్రామ పంచాయతీలుంటాయి. అలాంటి వాటికి కూడా లక్షల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారు. ఇది మరో రూపంలో అధికారం కొందరి చేతుల్లో కేంద్రీకృతం చేసే వ్యూహామా అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి. పెళ్లిళ్లలో ఆడంబరాలకు పోయి చాలా మంది అప్పులు పాలవుతున్నారనేది అందరి అనుభవంలో ఉన్నదే. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి అవాంఛనీయ ఖర్చులను గ్రామస్తులే కట్టడి చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో మద్యాన్ని నిషేధించుకున్నారు. అట్లాగే ఎన్నికల్లో కూడా ఆవాంచనీయ ఖర్చులను కట్టడి చేయాల్సిందే. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే వారికి సామాజిక వర్గాలకు అతీతంగా అవకాశం రావాల్సిందే. ముఖ్యంగా బీసీలకు ఈ సారి రిజర్వేషన్లు అమలు చేస్తామని అంటున్నారు. కాబట్టి అనివార్య ఖర్చులను బాగా తగ్గించాల్సిన అవసరం ఉంది. అభ్యర్థులు అప్పుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ ఈ విషయాలపై దృష్టి పెట్టాలనేది జనసమూహాపు మూకుమ్మడిమాటగాగుర్తిస్తే మంచిది.

## ఘనంగా బీఎస్ఎన్ఎల్
# రజతోత్సవ వేడుకలు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవ వేడుకలను జరుపుకుంటున్న సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కార్యాలయం నుండి రోడు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ డి.ఆర్.రాజేశ్వరి, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.కృష్ణ సాయితో సహా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కుంటలో వ్యక్తి మృతదేహం లభ్యం



**హత్నూర, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** కుంటలో తేలుతూ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవింద్రాజ్ పల్లి బస్టాండ్ కుంట లో బుధవారం గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు కలదు . కుంట గట్టుమీద క్రీమ్ కలర్ వైట్ హౌస్ బ్రాండ్ ప్యాంట్, భారత్ బ్రాండ్ బనియాన్ కలవు . ఎవరైనా గుర్తించినట్లయితే హత్నూర పోలీస్ స్టేషన్ 8712661845,8711656752 నెంబర్లకు సంప్రదించగలరని ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# జిల్లా ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు

- మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్)** విజయ దశమి ( దసరా ) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని, ప్రజల జీవితం లో దసరాను మించిన పండుగ లేదని,దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని,ఈ పర్వదినాన్ని ప్రజలందురు సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పదేండ్లలో ప్రజలకు మీరే చాలా బాకీ పడ్డారు

- అందుకే ప్రజలు మీకు ప్రతిపక్ష హోదా ఇచ్చారు
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్ధిపేట ప్రతినిధి,అక్టోబర్ 1 (సిరి న్యూస్)** అధికారంలో పది సంవత్సరాలు ఉన్న బిఆరెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని,మ్యానిఫెస్టో చెప్పినట్లుగా ఏదో కూడా అమలు చేయకుండా చాలా పథకాలలో ప్రజలకు మీరే బాకీ పడ్డారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కెసిఆర్ కు అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రం సంపదను దోచుకు తిన్నారని,అందుకే మీకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్ష హోదాలో కూర్చో బెట్టారని,బిఆరెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మళ్లీ మోసపోవద్దని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిఆరెస్ కుట్రలు చేస్తున్నని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆరెస్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. మధు, గయాజుద్దీన్, అర్షద్ హుస్సేన్, బాబాఫరీద్, బబ్బు, నజ్జు, ఫయాజ్ పాల్గొన్నారు.







# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

- సద్దుల బతుకమ్మకు హాజరైన మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డి

## పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం

**కౌడిపల్లి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలదని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు అన్నారు.గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు డప్పు వాయిద్యలతో లతో ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధులైన మార్కెట్ వద్ద , హనుమాన్ ఆలయం వద్ద, పల్లె గడ్డ , పలు కాలనీల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. యువతులు డిజె సౌండ్ పై కోలాటం ఆడారు అనంతరం గ్రామ శివారులోని మినీ ట్యాంక్ బండ్ పై బతకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మలు ఆడారు. డి జే సౌండ్ పై చేసిన కోలాట ఆటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈసందర్బంగా గ్రామ పురోహితులు ,సుమన్ శర్మ అతిధులతో బతుకమ్మ ,గంగమ్మ , గౌరమ్మ , కట్ట మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులం దరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలదని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల చిన్నంరెడ్డి,చంద్రం దుర్గా గౌడ్ , చంద్రం కృష్ణ గౌడ్ , కౌడ శ్రీనివాస్ గుప్తా , పోల నవీన్ కుమార్ , కుర్మా లక్ష్మణ్ , మాక్బుల్ , మట్ట నీరజ రెడ్డి , శెట్టయ్య ,పుండరీకం గౌడ్ ,మోతిలాల్ గౌడ్ చిరంజీవి,ప్రవీణ్ రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ , , సుధాకర్ రావు , రాములు , గ్రామ పెద్దలు , మహిళలు, యువ కులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గవ్వలపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు
- తీరొక్క పువ్వుకు పూజలు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 1 (సిరి న్యూస్)** :బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి, అగ్రహారం తదితర గ్రామాలలో ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో పండుగ ముగుస్తుందని మహిళలు పేర్కొన్నారు బుధవారం గవ్వలపల్లి, అగ్రహారం, గవలపల్లి చౌరస్తా దేవాలయాల వద్ద బతుకమ్మలను ఉంచి రామ రామ ఉయ్యాలో అంటూ పాడుతూ బతుకమ్మలు ఆడారు. తెలంగాణ రాష్ట్రంలో పూలను దైవంగా భావించి పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని మహిళలు కొనియాడారు అనంతరం గ్రామంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.





## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- గంగమ్మ ఒడిలోకి చేరుకున్న గౌరమ్మ

**చేగుంట, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగా అని పబ్బ నగేష్ గుప్తా అన్నారు.బుధవారం చేగుంట మండలంలోని చందాయిపెట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆడబిడ్డలతో కలిసి ఆడి పాడారు.అనంతరం తాను మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలంతా సంతోషంగా జరు పుకున్నారన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో శోభాయమానంగా ముగిసిన ఈ తొమ్మిది రోజులు ఆడపడుచుల ఆనందాల ఉత్సవ మన్నారు. తల్లి గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో భాగంగా మహిళలు ఆరాటంగా పూలను సేకరించి, వాటిని



అందంగా అలంకరించి ఆడటం మన సంస్కృతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శోభన్, బలేష్, లక్ష్మణ్, రామక్రిష్ణ, మచ్చ శ్రీనివాస్, ప్రదీప్, సాయిబాబా, ఎల్లమేశ్వర్ పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి



- **బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

**మెదక్ రూరల్ అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** రాబోయే స్థానికవి సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు.బుధవారం రోజు పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగిలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వద్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక ఎన్నికల నగర మోగించడంతో మండలంలోని గ్రామాల నుండి 15 ఎంపీటీసీ స్థానాలకు,40 సర్పంచ్ స్థానాలకు, వార్డు మెంబర్, జెడ్పిటిసి స్థానాల కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. తీసుకున్నటువంటి దరఖాస్తులను పరిశీలించి ఎంపీ రఘునందన్ రావు జిల్లా అధిష్టానం అభ్యర్థులను నిర్ణయిస్తారని మండల పార్టీ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు తెలిపారు.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థాయిలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఇప్పటి వరకు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎవరూ కూడా గ్రామాలలో అభివృద్ధిని చేయలేదని నేరుగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నిధులు వచ్చాయని కావాలంటే ప్రజలందరూ ఇంటర్నెట్లో పరీక్షించుకోవచ్చని అన్ని సంక్షేమ పథకాలు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని అవి గ్రామాల్లో కిందిస్థాయి వరకు కూడా అందడం గొప్ప విషయమని దానినే కోలమనంగా తీసుకొని ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు శ్రీరాం నరేష్,మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్,ప్రధాన కార్యదర్శిలు నాగభూషణం, లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్,కూలల మల్లేశం,సీతానగర్ మల్లేశం, కార్యదర్శి పెంటయ్య,వెంకట్ బాచారం వెంకట్,మూర్చాల అధ్యక్షులు వడ్లభాగేష్,గౌస్, ప్రకాష్ నాయక్,నాయకులు చంద్రయ్య,నర్సింలు సాయిబాబా, దుర్గయ్య, రాజేందర్,మోహన్ రావు, అరుణ్,దుర్గయ్య,యేసు సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పార్టీ కండువాలు కప్పి జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపిలో పలువురిని చేర్చుకున్నారు.వారిలో మాజీ డిసిసిబి డైరెక్టర్ భూమయ్య యాదవ్,కుమ్మరి చంద్రయ్య, గోర్కబాబు,ఊరటి సంతోష్, గుండాల సాయిలు,కంబాల భూమన్న ఎలిషా, పలు గ్రామాల యువకులు బీజేపీ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ కథనం ప్రకారం వివరాలు... సోమవారం మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన బుస్స రమేష్(45) చిన్న శంకరంపేట నుండి తన బైక్ పై స్వగ్రామానికి స్వగ్రామానికి వెళుతుండగా, అంబాజీపేట ప్రయాణ ప్రాంగణం వద్ద మెదక్ నుండి కారు వస్తు బైకును ఢీ కొట్టింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం మెదక్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని భార్య యశోద ఉంది. యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కారు ఢీకొని ఇద్దరికీ గాయాలు



**చేగుంట, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని అనంత సాగర్ గ్రామ శివారులో కారు ఢికొన్న ఘటనలో మేకల రమేష్, శివలకుతీవ్ర గాయాలయ్యాయి. అనంతసాగర్ శివారులోద్విచక్ర వాహనంపై వెత్తున్న వీరు, ఇబ్రహీంపూర్,వైపు నుంచి వచ్చిన కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గుండెపోటుతో ఏడుపాయల ఆలయ స్వీపర్ మృతి



**మెదక్ రూరల్, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** దేవాదాయ ధర్మాదాయ శాఖలో సక్రమంగా విధులు నిర్వర్తించి ఇంటికి వెళ్ళిన ఓ చిరు ఉద్యోగి గుండె పోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు దిగ్భ్రాంతిచెందారు.రాత్రి విధులు నిర్వర్తించి అందరితో కలుపు గొలుపుగా ఉండే స్వీపర్ నర్సింలు అకాల మృతి పలువురిని కలిచి వేసింది.ఈ విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు వెంటనే ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల నిమిత్తం రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# మందుబాబులకు షాక్




- **రేపు మద్యం దుకాణాలు బంద్**

**మెదక్ రూరల్, అక్టోబర్ 1 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. దసరా పండుగ రోజే గాంధీ జయంతి రావడంతో,రాష్ట్ర ప్రజలు తర్జనభర్జనలో పడ్డారు. రేపు గురువారం గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం దుకాణాలు మూసివేస్తారు. దీంతో ఇప్పటి నుంచే షాపుల ముందు ప్రజలు బారు లు తీరారు. రేపు గురువారం మెదక్ జిల్లా వ్యాప్తంగా, మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో, జిల్లాలోని, వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. మెదక్ జిల్లాలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనా లతో కిక్కిరిసిపోతున్నాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్ తో, నిన్న మంగళవారం ఒక్కరోజే రూ. 270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచా రం. ఈ మేరకు ఇవాళ బుధవారం రూ. 300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ మందుబాబులు కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసినా కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్లలో నిలబడి మద్యం కోసం ఓపిగ్గా ఎదురు చూస్తున్న మందుబాబులే కనిపిస్తున్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు



**వెల్దుర్తి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై గ్రామ పంచాయతీలు చేతులెత్తేశాయని వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పంచభూపాల్ రెడ్డి అన్నారు. చెరువుల్లో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు చేయటం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను నిధుల కొరత వెంటాడుతున్నదని, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవటంతో గ్రామాల్లో స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో కొంతవరకు చెరువులను శుభ్రం మరియు వీధిలైట్లు ఏర్పాటు చేశామని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రపంచానికి చాటేలా బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారని గుర్తు చేశారు. గ్రామగ్రామానా వేడుకలకు సకల సౌకర్యాలు కల్పించారని, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు అందించారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ చిన్నచూపు చూస్తున్నదని మండిపడ్డారు.కనీసం మహిళలకు బతుకమ్మ చీరలు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో పాలన కొంతబడిపోయిందని ఎద్దేవా చేశారు. రేవంత్ పాలనపై విసిగిపోయిన మహిళాలోకం నేడు కేసీఆర్ పాలన మళ్లీ కావాలని కోరుకుంటున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ సృజన
- బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ సృజన

**నార్సింగి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** మండల ప్రజలు దసరా పండుగ ను శాంతియుత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించు కోవాలని ఎస్ఐ బీమరి సృజన కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు,పోలీసు అధికారులకు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని చెడు పై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు ఎస్సై సృజన తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు నిండుగా ఉన్నాయని, దసరా పండుగ అనంతరం దుర్గామాత విగ్రహ నిమజ్జనాలు చేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జనాలు జరుపుకోవాలని అన్నారు. మండలంలో శాంతి పరిరక్షణకు, పండుగను శాంతియుత వాతావరణం లో నిర్వహించడానికి మండల ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. శాంతి భద్రతకు విఘాతం కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించబోమని, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# మరో నిరుపేద మృత దేహానికి అంత్యక్రియలు



**పటాన్ చెరు అక్టోబర్ 1 (సిరి న్యూస్):** జీవితానికి తుది అంకం మరణం, కానీ కొంత మంది జీవితాలు మరణం తర్వాత కూడా ప్రశ్నార్థకం. ఎం డీ ఆర్ ఫౌండేషన్. డబ్బు ఉన్నవాడు సేవ చేయడం ఒక సాధారణ గుణం, సేవ చేయాలనే మనసు ఉండడం అత్యున్నతమైన మహాగుణం. ఆ మహాగుణానికి నిజమైన ప్రతిరూపం మాదిరి పృథ్వీరాజ్. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఉన్న మదర్ మేరీ ఓల్డ్ ఏజ్ హోంలో సుమారు పది సంవత్సరాలుగా నివసిస్తున్న ఆర్యవైశ్య కులానికి చెందిన శివ అనే వృద్ధుడు మంగళవారం రాత్రి కన్నుమూశారు. శివ అంత్యక్రియలను ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్, అధ్యక్షులు మధు స్వయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధు మాట్లాడుతూ తమ ఎం డీ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 683 పైగా అనాథలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించగలిగామని అన్నారు. ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఉన్నంత వరకు ఎవరు ఒంటరిగా, అనాథగా చనిపోరాదు అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఉందన్నారు. వృద్ధులు, అనాథలు చివరి శ్వాస విడిచిన తర్వాత కూడా గౌరవం తో వీడ్కోలు ఇవ్వడం మా బాధ్యత అని అన్నారు. అలాగే ఫౌండేషన్ కార్యకలాపాలకు నిత్యం అండగా నిలుస్తున్న మాదిరి ప్రిథ్వీరాజ్, ఆయన కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ పదవి కోసం ఎదురుచూపులు

- నువ్వా నేనా.. మహిళలు ఒకవైపు.
- పురుషులు ఒకవైపు
- మొదలైన ఎన్నికల జోష్



**ఆందోల్ అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** అందోల్ మండల్ సాయిబాన్ పేట, సంగుపేట్, అల్మయ పేట, చందంపేట, గ్రామాలలో రసవత్తరంగా తాజాగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం జోర్ అందుకున్న నేపథ్యంలో. నేనంటే నేను అని ఎన్నికల సందడి చేస్తున్నారు. ఒక్క వైపు మహిళలు, మరోవైపు పురుషులు , నేనంటే నేనని వాళ్లలో జోష్ మొదలైంది.కొందరు పార్టీ టికెట్ల కోసం, కొందరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నామని యువకులు పోటీపడుతున్నారు.కొందరు పార్టీ నాయకులు గ్రామాలలో ఓటర్లు ఎవరికి పట్టం కడతారు అనేది ఆలోచనలో ఉన్నారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే నాయకులు ప్రలో భావాలకు గురి చేయకుండా ఓటు అడగాలి, నోటికి ఆశప డకుండా తమ ప్రాంత అభివృద్ధికి ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతామని యువకులు ముందు వస్తున్నారు. గ్రామాలలో ఎవరికి పట్టం కడతారో వేచి ఉండాల్సిందే.

## జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిది, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ అన్నారు.జగన్మాత ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వివరించారు.

## మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ పురస్కరించుకొని మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.దసరా ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, దసరా పండుగ మనిషిని మంచిమార్గంలో నడిపించడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తూ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని, తొమ్మిది రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలు విజయదశమిని దసరా ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, దుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## చేగుంట మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

- అయిత పరంజ్యోతి



**చేగుంట, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పట్టణ ప్రజలకు ప్రముఖ సంఘ సేవకులు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయిత పరంజ్యోతి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు.

## చిత్రలేఖనం ఉపాధ్యాయుని ప్రతిభ



**మనోహరాబాద్, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** చిత్రలేఖనం ఉపాధ్యాయుని ప్రతిభ అబ్బురపరిచింది. మండల కేంద్రమైన మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం ఉపాధ్యా యుడు బ్రహ్మచారి రంగురంగుల తో విజయదశమి దసరా సందర్భంగా ప్రజలపై అమ్మవారి కృపాకటాక్షం కలిగించాలని ఆ శక్తి స్వరూపిణి దుర్గాదేవి అమ్మవారి చిత్రాన్ని పెయింటింగ్ చేశారు. మైసాసురున్నీ సంవరించే మహి షాసుర మర్దినిగా చిత్రలేఖనం అబ్బురపరిచింది

# నిరుపేద కుటుంబంలో డీఎస్పీ ఉద్యోగం



**నారాయణఖేడ్: అక్టోబర్ 1 (సిరి న్యూస్):** నిరుపేద సన్నకారు రైతు కుటుంబంలో పుట్టిన యువకుడు కష్టపడి చదివి డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించి సత్తా చాటాడు. మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శివరామనందం ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించాడు. కుమ్మరి నర్సింహులు, మల్లమ్మలకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నలుగురు పిల్లల చదువు కోసం వారికున్న రెండు ఎకరాల పొలం సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించారు. చిన్న కుమారుడు శివరామనందం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేశాడు. 7వ తరగతి వరకు హన్మంరావుపేటలో, 10వ తరగతి లింగంపల్లి గురుకులంలో పూర్తి చేశాడు. తరువాత శ్రీతేజ జూనియర్ కాలేజీలో ఉచితంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసి, సేయింట్ ఆంటోనీస్‌లో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంసీఏ పూర్తి చేశాడు. కష్టపడి చదివిన ఫలితంగా నాలుగేళ్ల క్రితం కస్టమ్స్ ఇన్స్పెక్టర్గా ఎంపికయ్యాడు. అయితే చెన్నైలో విధులు రావడంతో తిరస్కరించాడు. లక్ష్యం గ్రూప్-1 ఉద్యోగం కావడంతో నిరంతరం కష్టపడి చదివి డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించాడు.ఈ విజయంతో గ్రామంలో ఆనందోత్సావలు నెలకొన్నాయి. గ్రామస్తులు మిఠాయిలు పంచుకొని శివరామనందం కుటుంబాన్ని అభినందించారు. "చదువు, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని శివరామనందం నిరూపించాడు" అని గ్రామ పెద్దలు అన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయ దశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు. అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అ ందోల్, అక్టోబర్ 1 (సిరిన్యూస్) :** దసరా పండుగ శుభ స ంద ర్భ ంగా అందోల్ నియోజ క వ ర్గ ప్రజలకు స్థానిక మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని కోరారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్)** : స ంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలియజేసారు. దసరా పండుగలో మన సంప్రాదాయం, సంస్కృతితో పాటు ఆత్మీయత మిలితమై ఉందన్నారు. ఈ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, చెడు ఎంత శక్తి వంతంగా కనిపిస్తున్నా, చివరికి మంచితనమే విజయం సాధిస్తుందని, దసరా పండుగ దీనిని గుర్తు చేస్తుందని, చెడు పై మంచి విజయం సాధించిన రోజు విజయ దశమి అని అన్నారు.


## ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** దసరా పండుగ శుభ స ంద ర్భ ంగా పటాన్ చెరు నియోజ క వ ర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని కోరారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 1 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలో చిన్న బసవేశ్వర్ మందిరంలో శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరత్నాల సందర్భంగా దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ మాత్రే అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. నవరాత్రుల పర్వదినాల్లో దుర్గామాతను ఆరాధించడం ద్వారా సమాజానికి శాంతి, సుభిక్షం కలుగుతుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజలు ఐక్యంగా ఉండి మాత అశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీర్లపల్లి వెంకన్న, అజయ్, పెద్ద గౌడ్, ఉల్లిగడ్డల నాగు, కంది మల్లేశం, పాండు ఉన్నారు.

## ఎమ్మెల్సీ మల్క కొమరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తపస్ నాయకులు



**చేగుంట అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ని మహేంద్ర హిల్స్ లోని తన నివాసం లో జన్మదినం సందర్భంగా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్,ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్,రాష్ట్ర బాధ్యులు ఆర్వి రామారావు, తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ , తపస్ మెదక్ జిల్లా బాధ్యులు మెట్టు శేఖర్, జెట్టి మల్లేశం, శ్రీనివాస్, కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు 2008 కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు, పెండింగ్ డి,ఏ ల గురించి, జీవో 317 బాధితుల గురించి ఎమ్మెల్సీ తో చర్చించడం జరిగిందని తెలియచేశారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**మెదక్ రూరల్ అక్టోబర్ 1 (సిరిన్యూస్):** మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు ఆయా గ్రామాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.బుధవారం రోజు పాపన్నపేట మండల కేంద్రంలోని నీలాగైని వద్ద ఏర్పాటు చేసిన మంటపంలో అమ్మవారు నిత్య పూజలందుకుంటుంది. ఉదయాన్నే నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజారి అమ్మవారికి కుంకుమార్చన పూజలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సిర్గాపూర్ జడ్పీటీసీ బరిలో ఎంఐఎం అభ్యర్థి.?



**నారాయణఖేడ్, అక్టోబర్ 1 (సిరి న్యూస్) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంఐఎం పార్టీ తరఫున అభ్యర్థి బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానం జెనరల్ (మహిళ)కు కేటాయించబడటంతో, ఎంఐఎం పార్టీ పోటీ చేసే అవకాశముందని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు.ఈ అంశంపై స్పందించిన ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ "ఎంఐఎం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపునందించే స్థానాలను పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ జిల్లా ఇన్‌ఛార్జ్‌లతో చర్చించి, అధికారికంగా ప్రకటిస్తామని ఆయన అన్నారు.